

# తెలంగాణ బానిస సంకెళ్లను తెంపిన పార్టీ బీఆర్ఎస్

**సిద్దిపేట పవర్** బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక.. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద పార్టీ జెండాను పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నేటితో 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూస్తురన్నారు. సిద్దిపేటలో 24 ఏండ్ల క్రితం పుట్టిన ఈ పార్టీ, తెలంగాణ కోసం పోరాటం చేసిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పిన జెండా గులాబి జెండా అన్నారు.



**బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేం..**

సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన పార్టీ అన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్టాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్టాన్ని సాధించడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఆన్నారు. పదేండ్లు తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు.నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, ఆదాయం కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందని, సిద్దిపేట అంటే ప్రభుత్వం ఓర్వలేని పరిస్థితి ఉందన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమేనన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించామన్నారు.రూ.200 రూపాయల పెన్షన్ రూ.2000 చేసింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి,రైతులకు రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించిన బీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రభుత్వను రుణమాఫీ, రూ. 15,000 రైతుబంధు ఎప్పుడు ఇస్తారని కాంగ్రెస్‌పై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారన్నారు.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**సిద్దిపేట పవర్** మధ్య భారత దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ ను వెంటనే ఆపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న మరణ హోమాన్ని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత నాలుగు రోజులుగా కర్రే గుట్టలో మావోయిస్టులు ఉన్నారు అనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు, వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న బలగాలను నిలిపివేస్తూ వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు. కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు,బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు . కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .

ఇట్టి కార్యక్రమంలో టిపిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి .సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు జే నరసింహులు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగుల భూపతి, ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాస్, భాస్కర్ పిడిఎం జిల్లా అధ్యక్షులు దుర్గ రాములు, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను, చిల్లా నర్సింలు, బహుజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ రోమాల బాబు, నర్సింలు ,ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ కీసర ఎల్లం ,ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు షాదుల్లా, పౌర హక్కుల సంఘం నాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ వెంచర్ కు నోటీసులు

**సిద్దిపేట పవర్** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామం సర్వేనెంబర్ 1141 లో 50 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్ కు గ్రామపంచాయతీ సెక్రటరీ సిబ్బంది నోటీసులు అంటి చారు ఇట్టి వెంచర్ కు గ్రామపంచాయతీ నుండి మరియు డిటిసిపి గాని చట్టపరమైన ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు చేసి కొనుగోళ్ళు,అమ్మకాలు చేస్తున్నారని అనుమతుల్లేని ప్లాట్లు కొని, కొనుగోలుదారులు నష్టపోతారని ముస్త్యాల గ్రామస్తులు మండల పరిషత్ లో ఫిర్యాదు చేశారు, ఏంపిడిఒ ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీ విచారణ చేసి రెండు నెలల క్రితం మొదటిసారి, నెలరోజుల క్రితం రెండవ సారి వెంచర్ కి సంబంధించిన అనుమతి పత్రాలు సమర్పించాలని నోటీసులు ఇచ్చారు, అయినప్పటికీ స్పందించకపోవడంతో ఈరోజు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి సంబంధిత యజమానులు చట్ట ప్రకారం అనుమతులు పొంది గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని లేనిచో వెంచర్ తొలగించాలని,తెలుపుతూ 3వ సారి నోటీసులు అందిం చారు. గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ కరోబార్, శ్రీధర్, యాదగిరిలు తదితరులు పాల్గొన్నారు






## టిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన బట్టు మోహన్ రెడ్డి

**సిద్దిపేట పవర్** చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ సందర్భంగా క్రియాశీలక సభ్యుడు, వికలాంగుడు బట్టు మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి కేసిఆర్, హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అంటే ఎంతో అభిమానమని అన్నారు. అందుకుగాను భారీ ఎత్తున ప్రజలు ,కార్యకర్తలు,తరలిరావాలని,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పోతిరెడ్డిపల్లి శాఖ సభ్యులు పాల్గొన్నారు.

